www.suryaa.com
18వ వసంతంలోకి ...

# ఆదిలాబాద్ సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

శనివారం 29 మార్చి 2025 పేజీలు 04

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్



షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్ తెగల అభివృద్ధికి

# ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఎస్.సి.,ఎస్.టి.సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్.పి.,ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ



మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కమీషన్ సభ్యులు రాంబాబునాయక్, కె.లక్ష్మీనారాయణ, కుసం పీలాదేవి, రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీఅశిష్ సింగ్ లతో వలిసి జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి.,ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

( మిగితా..2లో )

సమస్యలు పరిష్కరించి

# బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

**- రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఎస్. సి., ఎస్. టి. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, కుసం నీలాదేవి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. డి. వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్‌నగర్ ఎఫ్.డి.ఓ. సుశాంత్ బోగాడెలతో కలిసి ఆర్.ఓ.ఆర్.,అట్రాసిటి, భూ సమస్యలు, ఎస్.సి.,ఎస్.టి.లకు కల్పించే ప్రయోజనాలపై జిల్లా అధికారులతో,కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి.,ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖ తరపున ఎస్.సి.,ఎస్.టి.లు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల వివరాలు, బాధితులకు జరిగిన న్యాయం, అందిన పరిహారం,జిల్లాలో ఎస్.సి.,ఎస్.టి.లకు జరిగిన భూ పంపిణీ, భూ వివాదాలు, పోడు భూముల పరిష్కారం, గురుకులాలు, వసతి గృహాలలో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, అన్ని శాఖలలో ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు కల్పిస్తున్న పదోన్నతులు-రోస్టర్ విధానం పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి. సంబంధిత సమస్యలను/కేసులను ఈ నెల 31వ తేదీలోగా పరిష్కారమయ్యే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

మిగితా..2లో

# ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ.ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు.కార్యాలయానికి,ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు.ఈకార్యక్రమంలోకార్యాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లలలో బాధితుల పట్ల

# గౌరవంగా వ్యవహరించాలి

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ మార్చ్ 28,సూర్య మేజర్ న్యూస్**



జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షనిస్టూ లతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి ఎస్పి అఖిల్ మాహజన్ పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.సిబ్బంది బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ వద్ద విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కు అప్పగించి సరైన దర్యాప్తును కొనసాగించి, అదేవిధంగా సంఘటనా స్థలంలో ఉన్న సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసి వారి సంతకాలతో కూడిన రిపోర్టును రిసెప్షనిస్టు అందజేయాలని, ఒకవేళ రాజీ పొందితే రాజీ పత్రంపై ఇరు వర్గాల వారి సంతకాలు సాక్షుల సంతకాలతో కూడిన పత్రాలను నమోదు చేసుకొని ఉండాలని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఒక విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఉండే విధంగా చూసుకుంటూ వారికి రిసెప్షన్ ఎంక్వైరీ ఫిర్యాదులను అందించి దర్యాప్తు నివేదికలను సరైన సమయంలో అందించే విధంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.బాధితులే ఫిర్యాదును రాసే విధంగా చూసుకోవాలని తెలిపారు.ఏ గ్రామంలో కూడా పంచాయతీలు నిర్వహించకుండా పోలీసులు సరైన న్యాయం చేసే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు.ఎంక్వయిరీ చేసిన అధికారి తన దర్యాప్తుతో పాటు సెల్ఫీతో కూడిన ఛాయాచిత్రాన్ని రిపోర్టులో పొందుపరచాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని తెలియజేశారు.నెలలో ప్రతి వారం సిఐ స్థాయి అధికారులు తమ పోలీస్ స్టేషన్ల నందు జరిగే రిసెప్షన్ వర్టికల్ పై ప్రత్యేక చొరవ తీసుకొని సమీక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, డిసిఆర్బి సీఐ పాండేరావు, రిసెప్షనిస్టూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టీబీ డే ను నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**- వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై పోస్టర్‌ను ఆవిష్కణ**

**ఆదిలాబాద్ టైన్, మార్చి 28,సూర్య మేజర్ న్యూస్**

వందరోజుల టిబి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా టీబీ వైరస్ కనుగొన్న ప్రొఫెసర్ రాబర్ట్ కోచ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టీబీ కేసెస్ వివరాలు, ఎంతమందికి స్క్రీనింగ్, క్సరే పరీక్షలు నిర్వహించడం



గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీ ముక్తి పంచాయితీలను గుర్తించి వారికి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.టీబీ వ్యాధితో పోరాడి టీబీ పై గెలిచిన టీబీ ఛాంపియన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాబర్ట్ కోచ్ సైంటిస్ట్ టీబీ వ్యాధి కలిగించే క్రిమిని కనుగొన్నారు. 150 సంవత్సరాలు అయినప్పటికీ మనం పోరాడుతున్నాం. రమ అశోక్ చారిటబుల్ ట్రస్ట్ 5 టీబీ పేషెంట్స్ ను దత్తత తీసుకుని క్షయమిత్ర ఆద్వర్యంలో ఫుడ్ బకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టీబీలో బాగా పనిచేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిబి వంద రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కలెక్టర్ వైద్యసిబ్బందిని అభినందించారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డెరైక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

**- రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మొదటి పేజీ తరువాయి...**

ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగుల పదోన్నతులలో ఎవరికి అన్యాయం జరగకుండా చూడాలని, పోడు వ్యవసాయం చేస్తున్న అర్హులైన గిరిజనులకు నిబంధనల ప్రకారం ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాల కొరకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎస్.సి., ఎస్.టి. లకు నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులపై సంబంధిత బాధితులకు సత్వరం న్యాయం చేయాలని, వారికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 3 నెలలకు ఒకసారి జిల్లా కలెక్టరేట్ లో ఎస్.సి., ఎస్.టి. ల సమస్యలు, అట్రాసిటీ కేసుల బాధితులకు అందిస్తున్న పరిహారం అంశాలపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెల చివరి రోజు గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించి చట్టాలపై, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. లకు కేటాయించే నిధులను వారి ప్రాంతాలలో ఖర్చు చేయాలని, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖల వారీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగుల వివరాలు తెలుసుకుని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.






జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ దృష్టిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలలో పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించి, తద్వారా విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్ భవనానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా అధికారులు, జిల్లా ఎస్. సి. ఎస్. టి. మానిటరింగ్ కమిటీ సభ్యులు కేశవరావు, గోపాల్, గణేష్, అశోక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రబీ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్**



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

రబీ సీజన్‌కు సంబంధించి వరి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రబి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియలు ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియ పై పూర్తి అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఓపిఎంఎస్ యాప్ తో పాటు, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియలను సులభతరం చేసేందుకై ప్రత్యేకంగా రూపొందించిన లోకల్ యాప్ పై, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టెంట్ త్రాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడినన్ని గన్నీ బస్తాలు, టార్పాలిన్లు, తూకపు యంత్రాలు, తేమయంత్రాలు, తదితర పరికరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఒ పాపయ్య, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**నిర్మల్ మార్చి 28, సూర్య మేజర్ న్యూస్.**

ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా గత పలు ఎన్నికల్లో పోలీసు శాఖ వారి సహకారం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రత్యేక ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ తీరుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగ్గా రాబోవు ఎన్నికలను నిర్వహించాలన్నారు. అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని





తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టామని, రానున్న రోజులలో ఎన్నికలను ఇది స్ఫూర్తితో మరింత పకడ్బందీగా నిర్వహిస్తామని, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మొదటి పేజీ తరువాయి...**

పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్యరించేందుకు కృషి చేయాలని, పాత కేసులను మే 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు కేసులకు సంబంధించి. ముల ధృవీకరణ పత్రాలను మంజూరు చేసేందుకు తహశిల్దార్లు ప్రత్యేక కార్యక్రమం నేపట్టి నిబంధనల మేరకు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి భూ సమస్యలపై అందిన దరఖాస్తులను ఏప్రిల్ 30వ తేదీ లోగా వరష్కరించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎస్.సి., ఎస్.టి. రూలీల సంఖ్య పెంపొందించి 100 శాతం పనిదినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాకు కేటాయించబడిన ఎస్.సి., ఎస్.టి. నబ్లీన్ విధులు ప్రక్కదారి పట్టకుండా జిల్లా అధికారులు పర్యవేక్షిస్తూ సమర్ధవంతంగా వినియోగించబడి లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ శాలలో ఎస్ అధికారులు, ఉద్యోగులలో కోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖ తరపున ఎస్.సి., ఎస్.టి లు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల వివరాలు, బాధితులకు జరిగిన న్యాయం, అందిన పరిహారం, జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. లరు జరిగిన భూ పంపిణీ, భూ వివాదాలు, పోడు భూముల పరిష్కారం, గురురుబాబు, వసతి గృహాలలో చదువుతున్న ఎస్.సి, ఎస్.టి. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో ఎస్.సి, ఎస్.టి. లకు నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులపై సంబంధిత బాధితులకు సత్వరం న్యాయం చేయాలని, వారికి పరిహారం త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ దృష్టిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను కనీసం 15 రోజుల గరిష్టంగా 21 రోజుల లోపూగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, గురుకుల, ఆశ్రమ, ఆదర్శ, ప్రభుత్వ పాఠశాలలలో 70 వేల 992 మంది మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తుండగా 622 మంది ఎస్.సి., 221 మంది ఎస్.డి. ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. డి.ఎస్.సి. క్రింద 264 పోస్టులు భర్తీ చేయగా 58 మంది ఎస్.సి., 22 మంది ఎస్.టి. లను నియమించడం జరిగిందని తెలిపారు, జిల్లా ఉపాధి కల్పన శాఖ పరిధిలో 25 ఏజెన్సీలు ఉన్నాయని, ఎన్.సి. ఎస్.టి.లకు ప్రాధాన్యత ఇవ్వరం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భూగర్భ జలాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 43 కోట్ల రూపాయలు మంజూరు కాగా 34 కోట్ల రూపాయలను వినియోగించడం జరిగిందని, ఉపాధిహామీ పథరంలో ఎస్.సి., ఎస్.టి. లరు పని దినాలు పెంచే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ ద్వారా ఎస్.పి., ఎస్.టి.లకు సామాజిక వసతులు కల్పించడం జరుగుతుందని, వెదురు, బసార్ పట్టు తదితర పంటల ద్వారా లబ్ది పొందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా 4 లక్షణ మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యలక్ష్మి ప్రథరం క్రింద జిల్లాలో 12 వేల 682 మంది ఎస్.సి.లు, 5 వేల 688 మంది ఎస్.టి.లు లబ్ది పొందడం జరుగుతుందని, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న ఎస్.సి., ఎస్.టి. కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి నెల వేతనాలు సకాలంలో బందించడం జరుగుతుందని తెలిపారు.

డి.సి.పి మాట్లాడుతూ జిల్లాలో నమోదు అవుతున్న అక్రూసిటీ కేసులలో 60-70 శాతం మాత్రమే నిజమైనవి ఉంటున్నాయని. ఎస్.సి, ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 2024 లో 86 కేసులు నాగా ఇందులో 50 కేసులను కోర్టురు పంపించడం జరిగిందని, 2025లో 21 కేసులు నమోదు కాగా నేను లార్డ్షిట్ చేయడం ఒరిగిందని, మిగతాని పరిశీలనలో ఉన్నాయని, కేసులలో సాక్షులను సమగ్రంగా విచారించడం జరుగుతుందని తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్ భవనానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుర్ఛం అందించి స్వాగతం వలిచారు. అనంతరం కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమావేశం అనంతరం కమీషన్ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోలీసు శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిక్రూట్మెంట్‌లో అవినీతి, అక్రమాలు

**- ఆదిలాబాద్ ఆర్ఎం సోలేమాన్ పై చర్యలు తీసుకోవాలి - ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ అందరిని కాంట్రాక్టు పద్ధతి ద్వారా ఉద్యోగంలోకి తీసుకోవాలి - సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 5వ తేది నుంచి నిరవధిక సమ్మెలోకి వెళతాం - ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ డిపో ముందు ధర్నా - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**




**కొమురంభీమ్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**
ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం అవుట్సోర్సింగ్ పద్ధతి ద్వారా డ్రైవర్ల ని రిక్రూమెంట్ చేసుకుంటామని నోటిఫికేషన్ ఇచ్చిందని, అందుకోసం ఆసిఫాబాద్ డిపో సుమారుగా 250 మంది అప్లై చెసుకున్నారని, అందులో ప్రైవేట్ హైర్ డ్రైవర్ కూడా



ఉన్నారని, కానీ వీరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఆదిలాబాద్ ఆర్ఎం సోలేమను మరియు పీవో అక్రమాలకు పాల్పడుతూ కమిషన్లకు, లంచాలకు అలవాటుపడుతూ, పైరవీలకు పెద్దపీట వేస్తూ కొంత మందిని మాత్రమే నిబంధనలకు వ్యతిరేకంగా రిక్రూమెంట్ చేసుకున్నారని దాని వెంటనే రద్దుచేసి పీహెచ్బీ(పిహెచ్‌బి) డ్రైవర్ అందరిని ఎలాంటి షరతులు లేకుండా తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిన్న ఆసిఫాబాదు డిపో ముందు ధర్నా చేయడం జరిగింది. సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ఆర్ ఎం సోలేమన్ అవినీతి, అక్రమాలకు పాల్పడి, కొంత మందికి మాత్రమే సమాచారం ఇచ్చి, ఈనెల 26న రిక్రూమెంట్ చేసుకున్నారని, దీనిని వెంటనే రద్దు చేసి, అప్లై చేసుకున్న అందరికి సమాచారం ఇచ్చి, అందులో రిక్రూమెంట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలం నుంచి ఆదిలాబాద్ ఆర్ఎం అవినీతి అక్రమాలకు దోపిడీలకు పాల్పడుతున్న ఆర్టీసీ యజమాన్యం అతనిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఎండి వీసీ సజ్జనర్ వెంటనే స్పందించి ఆర్ఎం సోలేమాన్పై మరియు పీవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఆర్టీసీ డిఎం రాజశేఖర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ నాలుగవ తేదీలోపు సమస్యలను పరిష్కరించకుంటే 5వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలియజేయడం జరిగింది. దీనికి డిఎం సానుకూలంగా స్పందిస్తూ ఆర్టీసీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ బి డ్రైవర్స్ యూనియన్ డిపో ప్రెసిడెంట్ మధుసూదన్, ప్రధాన కార్యదర్శి షఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్ కుమార్, ఉపాధ్యక్షుడు భాస్కర్, డ్రైవర్స్ తిరుపతి, శోభన్, విజయ్, కుమార్, సాయి, నగేష్, ఇమామ్, హైమద్, నవీన్,గోపాల్, భీం రావు, అంజి, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ మార్చి 28, సూర్య మేజర్ న్యూస్.**
జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో శుక్రవారం సాయంత్రం




అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.

## నాటుసారా అమ్ముతూ పోలీసులకు పట్టుబడ్డ వ్యక్తి - తహసిల్దార్ ఎదుట బైండోవర్

**మందమర్రి, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి పట్టణంలోని దొరల బంగ్లా ఏరియాలో అక్రమంగా నిషేధిత నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని శుక్రవారం మండల తహసిల్దార్ సతీష్ కుమార్ ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. దొరల బంగ్లా ఏరియాకి చెందిన మానుపాటి సంపత్ అనే వ్యక్తి గుడుంబా విక్రయిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు



ఎఎస్ఐ మజీద్, తన సిబ్బందితో కలిసి దాడి చేసి 2 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మళ్లీ ఎలాంటి నేరం చేయకుండా సత్ప్రవర్తనతో మెలగాలని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు. బైండోవర్ అతిక్రమించి వ్యాపారాన్ని కొనసాగిస్తూ మరోసారి నాటు సార అమ్మూతు పట్టుబడితే అతనికి 6 నెలల నుండి సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా లక్ష నుండి రెండు లక్షల వరకు జరిమానా ఉంటుందని గుడుంబా విక్రయదారుడిని అధికారులు హెచ్చరించారు.


## ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం

**రామకృష్ణాపూర్, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్**
క్యాతనపల్లి మునిసిపాలిటి రామకృష్ణాపూర్ పట్టణ బిజెపి కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం బిజెపి కార్యకర్తలకు పట్టణ అధ్యక్షుడు దన్ సింగ్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వేంకటేశ్వర గౌడ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ దుర్గం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత దేశంలో బిజెపి కార్యకర్తలు ముదుండి బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ఆరుముల పోశం, పిట్టల రవి, వేముల అశోక్, దందు రాజేందర్, బంగారు గోపాల్, కట్ట ఈశ్వరా చారి, శెట్టి రమేష్, శ్రీలత, లక్ష్మి, మల్లేష్‌లు పాల్గొన్నారు.




## దొంగలను పట్టుకున్న పోలీసులకు ఎస్పీ ప్రశంస

**కాగ జ్ నగర్ ,సూర్య మేజర్ న్యూస్**
చోరీ కేసులో ప్రతిభ కనబర్చిన కాగజ్‌నగర్ టౌన్ పోలీసు కానిస్టేబుల్స్ రాజు, నాగరాజులకు శుక్రవారం ప్రశంసా పత్రం అందజేసిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు.ఇటీవల కాగజ్‌నగర్ లో దొంగతనం కేసులో తమ డ్యూటీలో చాకచక్యంగా వ్యవహరించిన ఐడీ పార్టీ సిబ్బందిని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు



అభినందించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం కానిస్టేబుల్స్ రాజు మరియు నాగరాజులను ఎస్పీ డీవి శ్రీనివాసరావు అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు.

## వేసవి వేడి కంటే తీవ్రంగా విద్యుత్ కష్టాలు

**వాంకిడి మార్చి 28సూర్య మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో కరెంట్ కష్టాలు మరింత దారుణంగా మారాయి. పది నిమిషాలకు ఒకసారి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండలంలోనిమేజర్ గ్రామపంచాయతీతో పాటు మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో ఇదేపరిస్థితి. అయితే కరెంట్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు చదువుకునే పరిస్థితి లేదు.పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కరెంట్ కోతలు పెద్ద అడ్డుగోడగా మారాయి.మీ సేవ కేంద్రాలు, రెవెన్యూ కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లే ప్రజలు కరెంట్ సమస్యలతో తిరుగుతూ అలసిపోతున్నారు. విద్యుత్ కోతల గురించి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ఇప్పటికైనా విద్యుత్ శాఖ స్పందించాలి.ప్రస్తుత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూసార పరీక్ష కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**సోన్, మార్చి 29 సూర్యా మేజర్ న్యూస్:**
మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో రైతు నేస్తం భూసార పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం వ్యవసాయ సంస్థ సీఈవో మెండు శ్రీనివాస్, వ్యవసాయ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ రైతు



నేస్తం మట్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మట్టి పరీక్షలు నిర్వహించడం వల్ల భూమి లోపల ఉన్న లోపాలను భూసార పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. దానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. కేవలం 5 నిమిషాలలోనే భూసార పరీక్ష రిపోర్టు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో వినోద్ కుమార్, ఏఈఓ లు ఉమామహేశ్వరి అశోక్ కుమార్, కార్యదర్శి భూపాల్ రెడ్డి,సరిత రైతులు, వీడిసి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

**జన్నారం, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలో గల బుట్టాపూర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం రాత్రి పట్టుకోవడం జరిగిందని రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా జన్నారంకు చెందిన దాసరి అన్వేష్, బుట్టాపూర్ కు చెందిన తిప్పని విశ్వాన్, కలమడుగు కు చెందిన పిడి ముజ్జ లకు చెందిన ఇసుక ట్రాక్టర్లను ఇంజన్ పల్లి రేంజ్ కు తరలించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.



## ఎస్సీ ,ఎస్టీ కేసులలో బాధితులకు న్యాయం జరగాలి ఉప్పారపు సత్యరాజ్

గుడిహత్నూర్, సూర్య మేజర్ న్యూస్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రత్న సొన్స్ వెల్ఫర్ సొసైటీ వ్యవస్థాపకుడు ఉప్పారపు సత్యరాజ్ అన్నారు.ఎస్సీ, ఎస్టీ కమిషన్ బృందం జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకు పరిహారం అందించడంలో వేగవంతంగా చర్యలు చేపట్టాలన్నారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. వీటిని నిర్మూలించడానికి కృషి చేయాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన ప్రతి దళిత, గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా కమిషన్ కృషి చేయాలని ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు.

## ప్రతి మండలంలో సివిల్ రైట్స్ డే నిర్వహణను తప్పనిసరి చేయాలి - భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మొహుల్కర్

వాంకిడి మార్చి 28,సూర్య మేజర్ న్యూస్

జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా నిర్వహించాలని,మండల స్థాయి అధికారులందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ కోరారు.శుక్రవారం జిల్లా కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులను కలిసి శాల్వ, బొకేతో సన్మానించిన అనంతరం వినతిపత్రం అందజేశారు.ప్రతి మండలంలో అంబేద్కర్ భవనాల నిర్మాణం జరగాలని,ఎస్సీ,ఎస్టీ వాడల్లో కాకుండా ఇతర ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలకు చైతన్యాన్ని కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను డీవీఎంసీ సభ్యులకు అందించాలని, ఇలాంటి కేసుల్లో పోలీస్ స్టేషన్ల ద్వారా బెల్ మంజూరు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేశవ్ రావు మాదిగ, గోపాల్ నాయక్, గణేష్, వెంకటేష్, గంగుబాయి పాల్గొన్నారు.

## త్రాగు నీటి పై అవగాహన సదస్సు

భీమిని,మార్చి27 సూర్య మేజర్ న్యూస్

భీమిని మండలం మామిడి కూడా గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీరు త్రాగడానికి యోగ్యమైనవని, మిషన్ భగీరథ నీళ్లే తాగాలని, చెలిమెల నీరు ఎవరు త్రాగకూడదని గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మిషన్ భగీరథ నీరు పరీక్షించి, స్వచ్ఛతను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఇ ప్రవీణ్ కుమార్,ఏఈ గ్రిడ్ శ్రీనివాస్,ఎంపీ ఓ శ్రీనివాస్ ఏ ఈ మిషన్ భగీరథ పోశం మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో పలువురి చేరిక

మంచిర్యాల రూరల్ , సూర్య మేజర్ న్యూస్

బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు శుక్రవారం పార్టీలో చేరారు, పార్టీలో చేరిన యువ నాయకులకి జోనల్ కోఆర్డినేటర్ కాదాశి రవీందర్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్త జోనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన కాదశి రవీందర్ ని పార్టీ శ్రేణులు మరియు నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య మధుబాబు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ మార్చి 28, సూర్య మేజర్ న్యూస్.

కలెక్టరేట్లోని తన చాంబర్లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వారి డైరీని శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అసోసియేషన్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాబురావు, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పుష్ప, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు - తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

తాండూర్,సూర్య మేజర్ న్యూస్

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోపాల్ నగర్ గ్రామంలో శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుంది. అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు కూడా రావడం జరుగుతుంది గ్లైపోసేట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది . ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ యొక్క నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ, మాదారం ఎస్సై సౌజన్య ,భీమిని ఎస్సై విజయ్ కుమార్, ఏఈఓ శంకర్ తో పాటు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

గుడిహత్నూర్ మార్చి 28 మేజర్ సూర్య న్యూస్:

గత మూడు నెలల క్రితం మండల కేంద్రంలో అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం కింద మంజూరైన మూడు లక్షల 75 వేల రూపాయల చెక్కును శుక్రవారం తహసిల్దార్ కవిత రెడ్డి బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించినప్పుడు ప్రభుత్వం తరపున తమకు ఎలాంటి సహాయం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వైద్య ఖర్చులు ఇతర అవసరాల నిమిత్తం 3 లక్షల 75 వేల రూపాయలు ప్రత్యేక నిధుల నుండి కేటాయిస్తూ చెక్కును తహసిల్దార్ చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి అందజేశారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ అరుణ్ కుమార్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ దండ విట్టల్‌కు గీత కార్మికుల ధన్యవాదాలు

తిర్యాణి సూర్య మేజర్ న్యూస్

శాసనమండలి సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ఏజెన్సీ గీత కార్మికుల గురించి ఏజెన్సీలో గీత కార్మికులు



ఎదుర్కొంటున్న సమస్యల గురించి మండలిలో ప్రస్తావించినందుకు తెలంగాణ రాష్ట్ర మోకు దెబ్బ ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, రాష్ట్ర మోకు దెబ్బ ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగోని శంకర్ గౌడ్, ఎమ్మెల్సీ దండే విట్టల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాల గురించి శాసనమండలం ప్రస్తావించినందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రాణాలను ఫణంగా పెట్టి గీత వృత్తిని చేపట్టిన గీత కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే లైసెన్సులు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించాలని పేర్కొన్నారు. వృత్తి లో ఎంతో మంది గీత కార్మికులు ప్రాణాలను పోగొట్టుకోగా మరికొంతమంది వికలాంగులుగా దుర్భర జీవితాన్ని వెల్లదిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అతి త్వరలోనే హైదరాబాద్ కు వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలవనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు లచ్చ గౌడ్, మోకు దెబ్బ మండల అధ్యక్షులు జుంగోని అశోక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 22 వ వార్డు సమస్యల పై కమిషనర్‌కి బిఆర్ఎస్ పార్టీ యువనాయకుల వినతి పత్రం అందజేత

రామకృష్ణాపూర్, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్

క్యాతనపల్లి మున్సిపాలిటి రామకృష్ణాపూర్ పట్టణం 22 వ వార్డులో మిషన్ భగీరథ నీళ్ల లీకేజీ కావడంతో రోడ్ల పై వృధగా పోతున్నవి రాబోయేది వేసవి కాలం దృష్ట మంచి నీటికి ఎలాంటి సమస్యలు తలెత్తద్దు అనే ఉద్దేశ్యంతో త్వరగా లీకేజీ పనులను పూర్తి చేయవలసినదిగా అదేవిదంగా కోతులు ఇండల్లో చొరబడి మనుషులను భౌతిక దాడులు చేసి ఇంట్లో ఉన్న వస్తువులను ఎత్తుక పోతున్నడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు కోతుల బెడద వలన ఇంట్లో నుండి బయటకు వెళ్ళలేని పరిస్థితి రోడ్ల పైన తిరిగే వాళ్ళకి కూడా ఇబ్బందిగా ఉంది అని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తగరం కరుణాకర్, దబ్బేటి సంతోష్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వాటర్ సప్లై కి సంబందించిన ఏదయిన సమస్య ఉంటే త్వరగా పరిష్కరించాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజుకి వినతి పత్రం అందజేశారు.దీనికి వారు సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.

## కిష్టాపూర్ పాఠశాలలో జాతీయ విపత్తు నిర్వహణపై అవగాహన

జన్నారం, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్ :

జన్నారం మండలం కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ విపత్తు నిర్వహణపై విద్యార్థులకు అవగాహనపై



అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో అనేదానిపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించిన విన్యాసాలు చూసి విద్యార్థులు విపత్తుల నుండి ఏ విధంగా తమకు తాము లేదా ఇతరులను ఎలా రక్షించాలో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దాముఖ కమలాకర్, అగ్నిమాపక సిబ్బంది ఉదయ్ కిరణ్, శివకుమార్, శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు బుచ్చి లింగయ్య, గోవర్ధన చారి, బాణావత్ ప్రకాష్ నాయక్, జ్యోతిశీల మణెమ్మ, నరహరి శర్మ, రజిత రాణి తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి

జన్నారం, మార్చి 28, సూర్య మేజర్ న్యూస్ :

సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర నాయకులు లింగంపల్లి రాజలింగం, కొండుకూరి రాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం జన్నారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని నిండు అసెంబ్లీ సభలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ శేరి సుభాషులు తమ బాధలు దృష్టిలో పెట్టుకుని మాట్లాడటం సంతోషకరమన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కళాకారులు గూడ రాజేందర్, అవునూరి సత్యం, కొల్లూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ధూప దీప నైవేద్య మండల అధ్యక్షునిగా ఒద్దిపర్తి వంశీకృష్ణ ఆచార్యులు

దస్తురాబాద్,మార్చి 28 సూర్య మేజర్ న్యూస్ :



మండలంలోని రేవోజీపేట్ హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు అయిన ఒద్దిపర్తి వంశీ కృష్ణాచార్యులను దస్తూరాబాద్ మండల ధూప దీప నైవేద్య పథకం నూతన అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు ధూప దీప నైవేద్య పథకం నిర్మల్ జిల్లా అధ్యక్షులు యోగేష్ శర్మ ప్రకటించడం జరిగింది.